సాయి కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకోవాలి

కలెక్టర్‌కు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి విజ్ఞప్తి

దివ్యాంగుడు సాయి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

జనగామ, ఏప్రిల్ 29 (నమస్తే తెలంగాణ) : జనగామ మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు కురుమవాడకు చెందిన పర్శ మల్లయ్య-లక్ష్మి దంపతుల కుమారుడు సాయి (30) పుట్టుకతోనే కాళ్లు, చేతులు చచ్చుబడిపోయి కనీసం కూర్చోలేని పరిస్థితిపై ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తెలుసుకున్నారు. సాయి కుటుంబానికి న్యాయం చేయాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చే దివ్యాంగుల పింఛన్ రూ.4 వేలు డైపర్లకు సైతం సరిపోవడం లేదని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. మందులు, నెలవారీ వైద్య ఖర్చులకు అప్పులు చేస్తున్నామని, అద్దె ఇంట్లో ఉంటున్న తమకు సర్కారు ఇచ్చే జీరో కరెంటు బిల్లుకు దరఖాస్తు చేసినా ఫలితం లేదని వారు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసినా మంజూరు కాలేదని, తాము ప్రభుత్వ పథకాలకు అర్హులం కాదా అని కలెక్టర్ ఎదుట బోరున ఇటీవల బోరున విలపించారు. దీనిపై సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్పందించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మంగళవారం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి జీరో కరెంటు బిల్లు, ఇల్లు మంజూరు, ఇతర సమస్యలపై వెంటనే న్యాయం చేయాలని కోరారు. దీనిపై కలెక్టర్ హామీ ఇస్తూ పరిష్కారం కోసం జనగామ ఆర్డీవో, విద్యుత్ శాఖ ఎస్ఈకి ఆదేశాలు జారీ చేశారని పల్లా తెలిపారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

తరిగొప్పుల, ఏప్రిల్ 29: పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీ ఎంపీపీ నూకల కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ ముక్కెర బుచ్చిరాజ్ యాదవ్ అన్నారు. మండలంలోని అంకుషాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ గ్రామ మాజీ అధ్యక్షుడు పైసా ప్రేమ్‌కుమార్ సోదరుడు విజయ్ సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు మంగళవారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు. పీఏసీఎస్ డైరెక్టర్ నాగపురి కిషన్‌గౌడ్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చెప్యాల రాజశేఖర్, నాయకులు గోలి సతీశ్, కుసుంబ రవి, పోగుల అశోక్, నూకల భూపాల్‌రెడ్డి, పోగుల రామయ్య, బండారి మల్లయ్య, చిన్నమూర్తి ప్రభుదాస్, నాగపురి రమేశ్, నారోజు బ్రహ్మచారి, దూదటి కృష్ణ పాల్గొన్నారు.

చందన మండల సమాఖ్య నూతన కార్యవర్గం

మమత

శారద

దేవరుప్పుల, ఏప్రిల్ 29: మండలంలోని చందన మండల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మంగళవారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో మహిళా గ్రామైక్య సంఘాల సమావేశం నిర్వహించారు. ఎన్నికల అధికారులుగా డీపీఎం(ఐబీ) వరలక్ష్మి, ఆర్ఎం ఎస్ఎన్ నిర్మల వ్యవహరించారు. మండల సమాఖ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోగా అధ్యక్షురాలుగా కామారెడ్డిగూడేనికి చెందిన పులిపంపుల మమత, ఉపాధ్యక్షురాలుగా చినమడూరుకు చెందిన కొలుపుల లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా పెదమడూరుకు చెందిన మునిగొండ శారద, కోశాధికారిగా కోలుకొండకు చెందిన శైలజ ఎన్నికయ్యారు. ఈ సమావేశానికి మండలంలోని 42 గ్రామసమాఖ్యలు 12 నియోజకవర్గాలుగా ఏర్పడి ఎన్నికల్లో పాల్గొన్నారు. మండలంలో 1,025 మహిళా సంఘాలు ఉండగా వీటిలో 11,320 మంది సభ్యులు ఉన్నారు. వీరంతా నూతన మండల సమాఖ్యను ఎన్నుకోగా ఒక్కో కార్యవర్గ సభ్యురాలు రెండు నుంచి మూడేళ్ల వరకు కార్యవర్గంలో కొనసాగుతారని ఐకేపీ ఏపీఎం వెంకట్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పాత కమిటీ అధ్యక్షకార్యదర్శులు నల్ల ఉమ, సంధ్య, బచ్చన్నపేట ఏపీఎం నాగేశ్వర్‌రావు, ఐకేపీ సీసీ సోమనారాయణ, శంకర్, సుదర్శన్, సిబ్బంది పబ్బ వెంకన్న, వెంకట్ పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ పోటీలకు తిమ్మంపేట క్రీడాకారులు

అనుబిందు, స్పందన

జఫర్‌గఢ్, ఏప్రిల్ 29 : ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ మహిళా సాఫ్ట్‌బాల్ క్రీడలకు మండలంలోని తిమ్మంపేటకు చెందిన మునిగాల అనుబిందు, తాళ్లపల్లి స్పందన ఎంపికయ్యారు. ఈ మేర కు కోచ్ కొండ రవి మంగళ వారంం ఒక ప్రకటనలో తెలిపారు. తిమ్మంపేటకు చెందిన వీరు ఇటీ వల జరిగిన కేయూ ఇంటర్ యూనివర్సిటీ స్థాయి క్రీడా పోటీల్లో ప్రతిభ ప్రద ర్శిం చారు. ఈ నెల 30 నుంచి నిర్వహిస్తున్న ఇంటర్ యూనివర్సిటీలో వీరు పాల్గొన ను న్నారు. అనుబిందు, స్పందనను ఉమ్మడి వరంగల్ జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లి సాంబశివరావు, సెక్రెటరీ రాజేందర్ అభినందించారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

కుమారస్వామి (ఫైల్)

జఫర్‌గఢ్, ఏప్రిల్ 29 : అప్పుల బాధతో ఒకరు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని హిమ్మత్‌నగర్‌లో జరిగింది. స్థానిక ఎస్సై రామ్‌చరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. హిమ్మత్‌నగర్‌కు చెందిన ఇంతల కుమార స్వామి(54) గ్రామంలో సొంత ఇల్లు నిర్మించుకునేందుకు ప్రైవేట్ బ్యాంక్ నుంచి రూ.4 లక్షలు రుణం తీసుకున్నాడు. కొన్ని నెలలు వాయిదాలు చెల్లించిన కుమారస్వామి ఇటీవల చెల్లించలేకపోయాడు. వాయిదాలు చెల్లించాలని కుమారులను కోరినా వారి సహకరించలేదు. దీంతో మానసిక వేదనకు గురైన కుమారస్వామి ఆదివారం తన వ్యవసాయ పొలం వద్ద పురుగుల మందు తాగి అపస్మారక స్థితికి చేరాడు. గమనించిన కుటుం బ సభ్యులు బాధితుడికి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ నేపథ్యంలో చికిత్స పొందుతూ కుమారస్వామి మృతి చెందినట్లు ఎస్సై రాంచరణ్ తెలిపారు. మృతుడి భార్య ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I LOPELLI PRAVEEN RAO S/O LOPELLI KISHAN RAO,Age: 41 years, R/o H.No. 16-7-250/A, Dayanand Colony, Warangal, Warangal Dist -506013, Telangana State, INDIA, . My name Changed from LOPELLY PRAVEEN KUMAR S/O LOPELLI KISHAN RAO, to LOPELLI PRAVEEN RAO S/O LOPELLI KISHAN RAO, for all purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

గానుగుపహాడ్‌లో ధాన్యం కొనుగోళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్

శాతాపురంలోని కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

జనగామ రూరల్, ఏప్రిల్ 29 : కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చిన ధాన్యంను వెంటనే తూకం వేసేలా చూడాలని జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం మండలంలోని గానుగుపహాడ్, వెంకిర్యాల గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబోసిన ధాన్యంలో తేమ శాతాన్ని, కొనుగోలు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఓపీఎంఎస్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా అని షేక్‌రిజ్వాన్‌బాషా నిర్వాహకులను అడిగారు. ఆరబోసిన ధాన్యంలో తేమ శాతాన్ని ప్రతి రోజు పరిశీలిస్తున్నారా అని తెలుసుకున్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో మిల్లులకు తరలిస్తున్నారా అని ఆరా తీశారు. కొనుగోలులో రైతులను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవని కేంద్రం నిర్వాహకులను హెచ్చరించారు. అనంతరం గానుగుపహాడ్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. వైద్యులు, సిబ్బంది ప్రతి రోజూ విధులకు హాజరు కావాలని సూచించారు. వడ్ల కొండ రోడ్డులోని సఖీ కేంద్రాన్ని సందర్శించారు. మహిళలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. బాల్య వివాహాల నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హుస్సేన్, డీటీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

పాలకుర్తి : రైతుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. మండలంలోని దర్దేపల్లి, శాతాపురం, వల్మిడి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన పరిశీలించారు. రోహిత్ సింగ్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు తలెత్తితే చర్యలు తప్పవని హెచ్చరించారు. తూకంలో మోసాలు లేకుండా చూడాలన్నారు. క్వింటాల్‌కు 41 కిలోలు మాత్రమే కాంటా వేయాలని సూచించారు. గన్నీ బ్యాగ్‌లు అందుబాటులో ఉంచాలన్నారు. లారీల కొరత లేకుండా చూడాలన్నారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఇదిలా ఉండగా తహసీల్దార్ కే నాగేశ్వరాచారి వావిలాల, మల్లంపల్లి, గూడూరు గ్రామాల్లోని ధాన్యం కోనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీసీవో రాజేందర్‌రెడ్డి, దివ్య, సివిల్ సప్లై డీటీ దేవా, ఆర్ఐ రాకేశ్, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల అశోక్‌రెడ్డి, ఎండీ కేతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, రాసాల దయాకర్, పుస్కూరి మధుకర్, సీఈవో రణధీర్ పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల, ఏప్రిల్ 29 : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంతో పాటు ఏడునూతులలోని కేంద్రాలను అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ పరిశీలించారు. లారీల సంఖ్య, గన్నీ బ్యాగ్స్ వివరాలు తెలుసుకున్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని నిర్వాహలను కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కోల చంద్రమోహన్ పాల్గొన్నారు.

3న సిద్ధేశ్వరాలయంలో పూజ సామగ్రికి వేలం

బచ్చన్నపేట, ఏప్రిల్ 29 : మండలంలోని కొడవటూరు సిద్ధేశ్వరస్వామి ఆలయంలో వచ్చే నెల 3 తేదీన వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో చిందం వంశీ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆలయ పరిధిలో టెంకాయలు, పూజా సామగ్రి, పులిహోర, తలనీలాలు, కొబ్బరి ముక్కల ప్రోగు కోసం వేలం పాటలు కొనసాగుతాయని ఆయన వెల్లడించారు. వేలం పాటలో పాల్గొనే వారు సకాలంలో ఆలయ ఈవో నిర్ణయించిన నిబంధనల ప్రకారం నడుచుకోవాలన్నారు. ఆసక్తిగల వారు వేలం పాటలో పాల్గొనాలని ఆలయ ఈవో వంశీ కోరారు.

వేసవి క్రీడా శిక్షణకు బాలల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 29 : వేసవిలో క్రీడా శిక్షణకు జిల్లాలోని 14 ఏళ్లలోపు బాల బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి బీ వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అథ్లెటిక్స్, వాలీబాల్, ఫుట్‌బాల్, మార్షల్ ఆర్ట్స్, బాక్సింగ్, సాఫ్ట్ బాల్ క్రీడల్లో శిక్షణ ఇవ్వడానికి జిల్లాలో 10 వేసవి క్రీడా శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. క్రీడాకారులు ఆటల్లో తమ నైపుణ్యాలను మెరుగు పర్చుకోవాలని సూచించారు. ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఐడీ https//satgasc.telangana.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. మే 1వ తేదీ నుంచి జూన్ 6 వరకు క్రీడా శిక్షణ ఇస్తామని వెంకట్‌రెడ్డి తెలిపారు. అథ్లెటిక్స్ కోసం జనగామ కోచ్ ఎం సురేశ్, సెల్ నంబర్ 8977628977)లో సంప్రదించాలని పేర్కొన్నారు. తైక్వాండోకు లింగాల ఘనపురం కోచ్ ఎండీ అబ్బాస్, సెల్ 9849321317, ఫుట్‌బాల్‌కు స్టేషన్ ఘన్‌పూర్ కోచ్ ఎస్ మహేశ్, సెల్ 8686854435, బాక్సింగ్‌కు స్టేషన్ ఘన్‌పూర్ కోచ్ రాజు, సెల్ 8247742746, సాఫ్ట్ బాల్‌కు పాలకుర్తి కోచ్ బీ సందీప్, సెల్ 7989934966, వాలీబాల్‌కు పాలకుర్తి కోచ్ సీహెచ్ యాదగిరి, సెల్ 9849471285, లింగాల ఘనపురం కోచ్ కుమార్, సెల్ 8096683143, మార్షల్ ఆర్ట్స్ కోసం జఫర్‌గడ్ కోచ్ రాజేంద్రం, సెల్ 97019 83116, చిల్పూరు కోచ్ కే రవి, సెల్ 9949468736, నర్మెట కోచ్ బాబు, 9640963794లో సంప్రదించాలన్నారు.

పారదర్శకంగా ఉపాధిహామీ పనులు కొనసాగించాలి

డీఆర్డీవో వసంత

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీవో వసంత

లింగాలఘనపురం, ఏప్రిల్ 29 : జాతీయ ఉపాధిహామీ పథకంలో చేపట్టిన పనుల్లో పారదర్శకత ఉండేలా సామాజిక తనిఖీ చేపట్టామని, మే ఒకటి నుంచి పనుల జాతర కొనసాగించాలని డీఆర్డీవో వసంత అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో జలేంధర్‌రెడ్డి అధ్యక్షతన ఉపాధిహామీ మండల సోషల్ ఆడిట్ సమీక్షా సమావేశం నిర్వహించారు. వసంత మాట్లాడుతూ ప్రతి కూలీకి రోజుకు రూ.307 లభించేలా పనులు చూపాలన్నారు. పనులను పర్యవేక్షించడంలో పూర్తి బాధ్యత గ్రామ కార్యదర్శులదేనన్నారు. మండలంలో 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకూ రూ.4.38 కోట్ల విలువైన 524 పనులు చేపట్టామన్నారు. వీటిలో కూలీలకు రూ.4.11 కోట్లు, మెటీరియల్‌కు రూ.27.17 లక్షలు చెల్లించామన్నారు. ఈ పనులపై థర్డ్‌పార్టీ ఎస్ఆర్‌పీలు నాగరాజు, కాశన్నతోకూడిన తొమ్మిది మంది సభ్యుల బృందం ఈ నెల 22 నుంచి 29 వరకు గ్రామాల్లో విచారణ జరిపించామని వసంత వివరించారు. రూ.1.25 లక్షల మేరకు కొలతల్లో తేడా వచ్చినట్లు గుర్తించి రికవరీకి ఆదేశించారని సమాచారం. ఈ సమావేశంలో ఏపీడీ చంద్రశేఖర్, ఎంపీవో రఘురామకృష్ణ, ఏపీవో భిక్షపతి, ఈసీ సతీశ్ ,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

11వ రోజుకు చేరిన కాంట్రాక్టు అధ్యాపకుల సమ్మె

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 29 : కాకతీయ యూనివర్సిటీ అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ ఎదురుగా కాంట్రాక్ట్ అధ్యాపకులు చేస్తున్న సమ్మె 11వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ అధ్యాపకుల జేఏసీ నేతలు ఆశీర్వాదం, ఏటీపీటీ ప్రసాద్, గడ్డం కృష్ణ మాట్లాడుతూ.. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజును కలిసి కాంట్రాక్ట్ అధ్యాపకుల అందరినీ రెగ్యులరైజ్ చేయాలని సీఎంకు లెటర్ రాయాలని విజ్ఞప్తి చేయడంతోపాటు సమస్యలను పరిష్కరించాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్‌కుమార్ లోధ్, కనకయ్య, సతీశ్, సూర్యనారాయణ, చంద్రశేఖర్, ప్రసాద్, వీణ, కవిత, రాజు, రఘువర్ధన్‌రెడ్డి, సునీత, భాగ్య, శ్రీలత పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీపీ సన్‌ప్రీత్‌సింగ్

దొంగలపై నిఘా పెట్టాలి : సీపీ

సుబేదారి, ఏప్రిల్ 29 : జైలు నుంచి బయటికి వచ్చే దొంగలపై నిఘా పెట్టాలని వరంగల్ పోలీసు కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఆదేశించారు. హనుమకొండలోని వరంగల్ పోలీసు కమిషనరేట్‌లో మంగళవారం నెలవారీ నేర సమీక్ష నిర్వహించారు. పెండింగ్ కేసుల వివరాలను ఏసీపీ, ఇన్‌స్పెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రౌడీషీటర్లను ప్రతి నెలా పోలీసు స్టేషన్‌కు పిలిపించి, వ్యక్తిగత వివరాలపై ఆరా తీయాలన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో రాత్రి వేళ ముమ్మరంగా పెట్రోలింగ్ చేయాలని, సీసీ కెమెరాల పని తీరును పరిశీలించాలని, అవసరం ఉన్న చోట కొత్త వాటిని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. మహిళా పోలీసు సిబ్బంది అన్ని రకాల విధుల్లో రాణించడానికి ప్రోత్సహించాలని సూచించారు. సమావేశంలో డీసీపీలు రాజమహేంద్రనాయక్, అంకిత్‌కుమార్, జనార్దన్, ఏఎస్పీలు చైతన్య, మనన్‌భట్, అదనపు డీసీపీలు రవి, సురేశ్‌కుమార్ పాల్గొన్నారు.

పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

తానేధార్‌పల్లిలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న కడియం

స్టేషన్ ఘన్‌పూర్, ఎప్రిల్ 29 : పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని తానేదార్‌పల్లి గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి 112 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయగా, గత నెల 16న సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేసిన శిలాఫలకాన్ని మంగళవారం ఆయన ఆవిష్కరించారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ అర్హులందరికీ రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలు మంజూరు చేశామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు 600 అడుగులు మించకుండా ఇంటి నిర్మాణం చేయాలన్నారు. త్వరలోనే విశ్వనాథపురం క్రాస్ రోడ్డు నుంచి తమ్మడపల్లి (జీ) వరకు డబుల్ రోడ్డు నిర్మించనున్నట్లు కడియం వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ మాత్రునాయక్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ, మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్యా శిరీష్ రెడ్డి, జిల్లా నాయకుడు బెలిదె వెంకన్న, మాజీ సర్పంచ్ గాదె చంద్రయ్య, మాజీ ఉప సర్పంచ్ మంతెన ఇంద్రారెడ్డి, మాచర్ల కుమారస్వామి, ఉడుత భిక్షపతి, మంతెన హరీశ్, గాదె సుధాకర్, దయాకర్, కృష్ణంరాజు, దుంపల సురేశ్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కిరణ్ పాల్గొన్నారు.

ఇప్పగూడెంలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు ప్రారంభం

ఇప్పగూడెంలో రూ.90 లక్షలతో ఉపాధి హామీ నిధులతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. అనంతరం జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌ను టాస్ వేసి ప్రారంభించారు. కాటమయ్య ఆలయ ద్వితీయ వార్షికోత్సవానికి హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో వివిధ పార్టీల సిద్ధాంతాలు ఎలా ఉన్నా ఇక్కడ మాత్రం సీపీఎం, సీపీఐ పార్టీలు కాంగ్రెస్‌తో మిత్రపక్షాలుగా ఉండి అభివృద్ధి చేసుకోవాలన్నారు. మొదటి విడుతలో 50 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, మరో రెండు నెలల్లో మరో 50 ఇళ్లు ఇస్తానని శ్రీహరి తెలిపారు. జూలై నాటికి గ్రామంలో రూ.4 కోట్ల విలువైన సీసీ రోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలనలో వేగం పెంచాలి

అధికారులతో సమీక్షలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 29 : ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ప్రక్రియలో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌తో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం, పింఛన్లు, ఉపాధి హామీ పనులు, స్వచ్ఛ భారత్, జల శక్తి అభియాన్, అమ్మ ఆదర్శ పాఠశాలల పెండింగ్ పనులు, జాతీయ ఆరోగ్య మిషన్ ఉప కేంద్రాల పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జనగామ, స్టేషన్ ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల నుంచి ఇందిరమ్మ ఇళ్ల కోసం 1,45,856 దరఖాస్తులు వ చ్చాయని తెలిపారు. వీటిలో 1,45,417 దరఖాస్తుల పరిశీలన పూర్తయిందని, మిగతా వాటి పరిశీలనలో వేగం పెంచాలని ఆదేశించారు. ఏ రోజుకు ఆ రోజు సర్వే చేసిన లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో న మోదు చేయాలని ఎంపీడీవోలకు సూచించారు. ఇం దిరమ్మ ఇళ్ల జాబితాలో అర్హులకు మాత్రమే జాబితా లో చోటు ఉండాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం కింద జిల్లాలో 27,979 మంది దరఖాస్తులు వచ్చినట్లు పేర్కొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పెండింగ్ పనులను మే 5వ తేదిలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. జాతీయ ఆరోగ్య మిషన్ కింద జిల్లాలో మొత్తం 104 ఆరోగ్య ఉప కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. వీటికి సంబంధించి 87 ఉప కేంద్రాల్లో అభివృద్ధి పనులను గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీవో వసంత, గృహ నిర్మాణశాఖ పీడీ మాతృ నాయక్, ఈఈ పీఆర్ శ్రీనివాస్‌రావు, డీఈవో రమేశ్, డీఎంహెచ్‌వో డాక్టర్ మల్లికార్జున్‌రావు, ఎల్డీఎం శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఈడీ ఎస్సీ కార్పోరేషన్ మాధవి లత, ఎస్సీడీడీ విక్ర మ్, బీసీ అభివృద్ధిశాఖ అధికారి రవిందర్, డీడబ్ల్యువో ఫ్లోరెన్స్ తదితరులు పాల్గొన్నారు.

గోపరాజుపల్లిలో యువకుడి ఆత్మహత్య

అనిల్ (ఫైల్)

జనగామ రూరల్, ఏప్రిల్ 29 : జనగామ మండలం గోపరాజుపల్లికి చెందిన పిడుగు అనిల్(22) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గోపరాజుపల్లికి చెందిన పిడుగు అనిల్ మంగళవారం పొలాల వద్ద అపస్మారక స్థితిలో కనిపించగా స్థానికులు జనగామలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వైద్యులు చికిత్స అందిస్తుండగానే అనిల్ మృతి చెందాడు. అనిల్ మృతికి కారణాలు తెలియడం లేదని స్థానికులు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యా దు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

హనుమకొండ చౌరస్తా, ఏప్రిల్ 29 : హనుమకొండ డిపో మేనేజర్ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం నిర్వహిస్తున్నట్లు డీఎం ధరమ్‌సింగ్ తెలిపారు. డిపో పరిధిలోని జమ్మికుంట, వేలేరు, ఐనవోలు, పర్వతగిరి, సంగెం, ఖిలావరంగల్, హనుమకొండ, హసన్‌పర్తి, కమలాపూర్, వరంగల్, హనుమకొండ, కాజీపేట మండలాల ప్రజలు బస్సు సర్వీసులపై తమ అభిప్రాయాలను 89777 81103 నంబర్‌కు తెలుపాలన్నారు.


ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

ఎమ్మెల్యే పల్లాను సన్మానించిన బీఆర్ఎస్ నేతలు

బచ్చన్నపేట, ఏప్రిల్ 29 : బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతంలో కీలకపాత్ర పోషించిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని మంగళవారం మండల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ రజితోత్సవ సభ